RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

సైబర్ బెదిరింపుల నియంత్రణకు కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు



వివరాలు 5 లో

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7569677170

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :251 సంపాదకులు: కలిచేటి వెంకయ్య గురువారం 6 ఆగస్టు 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

# 20 నిమిషాల్లో ఏడు పేలుళ్లు...

## దుబాయ్‌లో ఉద్రిక్త పరిస్థితులు

దుబాయ్ జెబెల్ అలీ ప్రాంతంలో వరుస పేలుళ్లు - 20 నిమిషాల్లో ఏడు పేలుళ్లు జరిగినట్టు సమాచారం

పేలుళ్లకు గల కారణంపై ఇంకా లేని స్పష్టత - పోర్టు సమీపంలో భారీ అగ్నిప్రమాదం

హౌతీల దాడి అయ్యుండొచ్చన్న ప్రచారం - ఘటనపై యూఏఈ దర్యాప్తు



**సింధూరదర్శిని:** యూఏఈలోని దుబాయ్ జెబెల్ అలీ పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వరుస పేలుళ్లు సంభవించాయి. కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఏడు పేలుళ్లు చోటుచేసుకున్నట్టు ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

జెబెల్ అలీ నౌకాశ్రయం సమీపంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఈ పేలుళ్లు జరిగినట్టు సమాచారం. ఇంధన నిల్వలు, సరకు రవాణాకు ఇది కీలక కేంద్రంగా గుర్తింపు పొందింది. అయితే పేలుళ్లకు కారణం ఏమిటన్న విషయంపై యూఏఈ అధికారులు ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టంపై కూడా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. పేలుళ్ల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో ఘటనను చిత్రీకరిస్తున్న ఇద్దరిని యూఏఈ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఈ పేలుళ్లు యెమెన్ నుంచి ప్రయోగించిన క్షిపణుల వల్లే జరిగాయని మెహర్ వార్తా సంస్థ పేర్కొంది. మరోవైపు, పలుసార్లు పేలుళ్ల శబ్దాలు వినిపించిన విషయాన్ని యూఏఈ మీడియా ధ్రువీకరించినా, వాటికి కారణంపై ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. నాసా థర్మల్ ఇమేజరీలో జెబెల్ అలీ పోర్టు సమీపంలోని ఓ గిడ్డంగిలో భారీ అగ్నిప్రమాదం నమోదైనట్టు స్థానిక మిగతా 2లో...



## సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట

- కామరాజర్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు
- 10 వేల పాఠశాలల్లో సూపర్ క్లీన్ క్యాంపస్ పథకం
- కళాశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం రూ.2,000 కోట్లు
- సంక్షేమ పథకాలకు భారీ నిధుల కేటాయింపు
- అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టడమే లక్ష్యం

**తమిళనాడు:** ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌లో విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యం లభించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం రూ.44,527కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఎన్.మారీ విల్సన్ ప్రకటించారు. 9నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం 'పెరుంతలైవర్ కామరాజర్ మోడల్ స్కూల్స్' పేరుతో ఆధునిక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యతో పాటు భోజనం, వసతి, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తారు. ఈ పథకానికి మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.125కోట్లు కేటాయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, మిగతా 2లో...



## అమరావతే ఏపీ ఆత్మగౌరవం

జగన్ పాలనపై విరుచుకుపడ్డ హోంమంత్రి అనిత

అమరావతి పనులను పరిశీలించిన అనిత, కొండపల్లి శ్రీనివాస్

మూడు రాజధానుల పేరుతో ప్రజలను జగన్ మోసగించారన్న అనిత

అమరావతి పనులను ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపు

వివరాలు 2 లో

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా వీఈఆర్ అభివృద్ధి

వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు

విశాఖ ఎకనామిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్

ఈస్ట్-వెస్ట్ కనెక్టివిటీపై దృష్టి సారించడం ద్వారా విశాఖ ప్రాంత అభివృద్ధి

విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, సింధూరదర్శిని:** విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్-వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు..CRZ రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ మిగతా 2లో...





## వైసీపీని మూసుకోవడమే ఉత్తమం

నారా లోకేశ్ రాజీనామా డిమాండ్‌పై యనమల తీవ్ర ఆగ్రహం!

వైసీపీ డిమాండ్ అసంబద్ధమైనదన్న యనమల

ఆ పార్టీ వెంటిలేటర్ పై ఉందని ఎద్దేవా

రాష్ట్ర అభివృద్ధికి వైసీపీ అవరోధంగా మారిందని విమర్శ

**అమరావతి, సింధూరదర్శిని:** మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలంటూ వైసీపీ చేస్తున్న రచ్చపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు నిప్పులు చెరిగారు. వైసీపీ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ఆయన.. ఆ డిమాండ్ పూర్తిగా అసంబద్ధమైనదని, ఆమోదయోగ్యం కాదని తెగేసి చెప్పారు. ముఖ్యంగా, తమను తాము నవతరం 'జెన్-జీ' నేతలుగా ఊహించుకుంటున్న మిగతా 2లో...

## స్నాన ఘట్టాలవారీ భక్తుల రద్దీ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయండి

"స్నానం-దానం-పితృతర్పణం"వంటి నినాదాలతో పుష్కరాల విశిష్టను తెలియజేయాలి

మఠాధిపతులు,పీఠాధిపతులు,ప్రముఖ ప్రవచనకర్తల సూచనలు సలహాలు తీసుకోండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్



**అమరావతి, సింధూరదర్శిని:** రానున్న గోదావరి పుష్కరాల సమయంలో గోదావరి నది వెంబడి ఏస్నాన ఘట్టంలో పుష్కర స్నానం ఆచరించినా పుణ్యం లభిస్తుందనే విశ్వాసాన్ని భక్తుల్లో కల్పించేందుకు ఇప్పటి నుండే తగిన మిగతా 2లో...

## పొగాకు రైతుల సంక్షేమంపై జగన్‌మోహన్‌రెడ్డికి బహిరంగ సవాల్

వాస్తవాలు, గణాంకాలతో చర్చకు సిద్ధమా జగన్?

రైతుల కోసం చేసింది ఎవరు? మాటలు చెప్పింది ఎవరు?


ప్రజల ముందే తేల్చుకుందాం - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**అమరావతి, సింధూరదర్శిని:** పొగాకు రైతుల సంక్షేమంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలపై ఆధారపడినవని, రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు, గణాంకాలతో బహిరంగ చర్చకు రావాలని జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బహిరంగ సవాల్ విసిరారు. బుధవారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి గారూ... మిగతా 2లో...

## అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

డీఎస్సీపై నారా లోకేశ్



**అమరావతి, సింధూరదర్శిని:** ఆంధ్రప్రదేశ్‌లో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' (టెట్) నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెట్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మిగతా 2లో...

# 20 నిమిషాల్లో ఏడు పేలుళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

మీడియా తెలిపింది. ఆ ప్రాంతంలో ఇంధన నిల్వలు ఉండటంతో పేలుళ్ల తర్వాత మంటలు చెలరేగినట్టు భావిస్తున్నారు. అదే సమయంలో యెమెన్ రాజధాని సనాలో కూడా పేలుళ్ల శబ్దాలు వినిపించినట్టు సమాచారం. అవి వైమానిక దాడుల ఫలితమా, లేక అక్కడి నుంచి క్షిపణులు ప్రయోగించారా అన్న అంశంపై స్పష్టత లేదు. జెబెల్ అలీపై యెమెన్ హౌతీ తిరుగు బాటుదారులు దాడి చేసి ఉండొచ్చని కొన్ని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ ఘటనకు తామే కారణమని హౌతీలు ప్రకటించలేదు. యూఏఈ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ చేయలేదు. ఇరాన్‌కు సంబంధించిన ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఘటనకు అసలు కారణంపై యూఏఈ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సీఎం విజయ్ తొలి బడ్జెట్‌లో విద్యా రంగానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు 'సూపర్ క్లీన్.. సూపర్ క్యాంపస్' పథకం కింద రూ.129 కోట్లు కేటాయించారు. తొలి దశలో 10 వేల ప్రభుత్వ పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఉన్నత విద్యనభ్యసించేవాళ్లకు 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' కింద ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసేందుకు రూ.2,000 కోట్లు కేటాయించారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే అవగాహన కార్యక్రమాలకు రూ.7 కోట్లు కేటాయించారు.సంక్షేమ పథకాలకూ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకానికి రూ.560 కోట్లు కేటాయించింది. పెళ్లి రోజు వధువుకు ఎనిమిది గ్రాముల బంగారు నాణెం, పట్టు చీర అందించే పథకానికి రూ.812 కోట్లు ప్రతిపాదించింది.రాష్ట్ర అప్పులు గత ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయని మంత్రి తెలిపారు. అదనంగా రూ.16 వేల కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వైసీపీని మూసుకోవడమే ఉత్తమం

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ నాయకులు... 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలచే తిరస్కరించబడిన 'జెన్-ఎక్స్' నాయకులని ముందుగా తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో విధ్వంసం, దోపిడీనే ధ్యేయంగా పనిచేసిన ఆ పార్టీ ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఊపిరి పీల్చుకుంటోందని వ్యాఖ్యానించారు. కేవలం సొంత రాజకీయ ఉనికి కోసం ఆడుతున్న నాటకాలు, పగటి వేషాలు, నకిలీ నినాదాలను చూసి ప్రజలు మళ్లీ మోసపోరని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎలాగో ఆ పార్టీకి భవిష్యత్తు లేదని, దుకాణం శాశ్వతంగా మూసుకోవడమే వారికి ఏకైక మార్గమని యనమల విమర్శించారు. ఏపీ సర్వతోముఖాభివృద్ధికి వైసీపీ ఒక పెద్ద 'స్పీడ్ బ్రేకర్'లా తయారైందని, కొత్తగా వచ్చే పెట్టుబడిదారులను సైతం బెదిరింపులకు గురిచేస్తోందని యనమల మండిపడ్డారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల వ్యవహారంలో కోర్టుకెళ్లిన వైసీపీకి అక్కడ కనీసం పిటిషన్ దాఖలు చేసే అర్హత కూడా లేదని న్యాయస్థానమే తోసిపుచ్చిందని గుర్తుచేశారు. ఆర్థిక, క్రిమినల్ నేరాల్లో ఇరుక్కున్న నాయకుల కేసుల విచారణను రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేశారు.

# అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీ ప్రకారమే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకు తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

# అమరావతే ఏపీ ఆత్మగౌరవం..




అమరావతి, సింధూరదర్శిని: అమరావతి వేదికగా జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల ఆత్మగౌరవం అమరావతిలోనే ప్రతిబింబిస్తున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. ఈరోజు రాజధాని పనుల పురోగతిని దగ్గరుండి పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మూడు రాజధానుల పేరుతో సమయాన్ని వృథా చేస్తూ ప్రజలను మోసగించారని అనిత తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రూపు దిద్దుకుంటున్న అద్భుతమైన నిర్మాణాలను ప్రజాప్రతినిధులతో పాటు సామాన్య ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపునిచ్చారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతుల త్యాగాలు మరవలేనివని గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో 'వాక్ టూ వర్క్' అనే వినూత్న కాన్సెప్ట్‌తో సెక్రటేరియట్, హెచ్ఓడీ భవనాలను నిర్మిస్తున్నారని, నివాస సముదాయాల నుంచి నడుచుకుంటూ వెళ్లి పనిచేసుకునేలా ఆధునిక వసతులతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా వీఈఆర్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని..దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని...బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."వీఈఆర్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలి. శ్రీకాకుళం జిల్లాలోని మూల పేట పోర్టు మొదలుకుని... రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్ట్ వరకూ ప్రతి ప్రాంతం.. ప్రతి టూరిజం స్పాట్, ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసేలా... పెట్టుబడులు వచ్చేలా చేయడంతోపాటు... అవసరమైన మేరకు ఎక్స్ పీరియన్స్ జోన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వివిధ ప్రాజెక్టులను అనుసంధానిస్తూ వీఈఆర్ ప్రగతి సాగేలా చూడాలి. వీఈఆర్ ప్రాజెక్టులో వైజాగ్ బే సిటీది కీలకపాత్ర. ఈ ప్రాజెక్ట్ ద్వారా రీజియన్ పరిధిలో పెద్ద ఎత్తున పట్టణాభివృద్ధి పనులు జరగాలి. ఇందుకు వివిధ పథకాల నిధులను కన్వెర్జెన్స్ చేసి ఈ ప్రాజెక్టు కోసం వినియోగించాలి. అలాగే కేంద్ర నిధులను మరింతగా రాబట్టే అంశంపై దృష్టి సారించాలి. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి.. ప్రాజెక్టులను రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్ షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడంతోపాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. జ= నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్టును పూర్తి చేద్దాం. జరుగుతున్న అభివృద్ధి.. చేపడుతున్న ప్రాజెక్టులు.. వీటి వల్ల కలిగే ప్రయోజనాలు.. ఉద్యోగ-ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చెప్పాలి. వీఈఎర్ అభివృద్ధి ప్రణాళికల్లో విద్యా సంస్థలను... యూనివర్శిటీలను కలుపుకుని వెళ్లాలి. ముఖ్యంగా ఆంధ్రా యూనివర్శిటీ సేవలను వినియోగించుకోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**బే సిటీ కోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ కమిటీ..**

"బేసిటీ ప్రాజెక్ట్ అమలు కోసం ఎగ్జిక్యూటివ్ కమిటీని ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాజెక్టులను అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి. జీసీసీ, ఫిన్ టెక్, లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ రంగాలపై దృష్టి సారించాలి. ఈస్ట్ టూ వెస్ట్ కనెక్టివిటీపై ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుల రూపకల్పన.. పెట్టుబడుల సాధన జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేయండి.

రోడ్-రైల్ ఇంటిగ్రేషన్ జరగాలి. కాకినాడ, విశాఖలతో పశ్చిమ భారత్ లోని వివిధ ప్రాంతాలు అనుసంధానం కావాలి. ముఖ్యంగా 4 ఎయిర్ పోర్టులు, 3 పోర్టులు లింక్ చేస్తే అభివృద్ధి వేగంగా జరగడంతోపాటు... పెట్టుబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. విశాఖలో జంతు ప్రదర్శన శాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలి. అంతర్జాతీయ నగరంగా విశాఖ ఎదుగుతోంది. ఇలాంటి ప్రాంతంలో ఉన్న జంతు ప్రదర్శన శాల మంచి పర్యాటక ప్రాజెక్టు అవుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక, విద్య, వైద్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# స్నాన ఘట్టాలవారీ భక్తుల రద్దీ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు.గోదావరి పుష్కరాలు 2027పై బుధవారం సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల విశిష్టతను ఏవిధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే దానిపై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు.ముఖ్యంగా "స్నానం -దానం-పితృతర్పణం"వంటి నినాదంతో గోదావరి పుష్కరాల్లో రాష్ట్ర,దేశ విదేశీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే విధంగా తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.భక్తుల రద్దీని నిర్వహించేందుకు స్నాన ఘట్టాల వారీగా తగిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని చెప్పారు.అదేవిధంగా వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు,ఇతర ప్రముఖ స్వామీజీలు, ప్రముఖ ప్రవచన కర్తలను స్వయంగా కలిసి వారి సూచనలు,సలహాలను తీసుకుని పుష్కరాల సమర్థ నిర్వహణతో పాటు విజయవంతానికి తగిన ప్రణాకలను సిద్ధం చేసి,ఆసూచనలను పుష్కరాల కమ్యునికేషన్ ప్లాన్ లో పొందు పర్చాలని సిఎస్ చెప్పారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీ సమర్థ నిర్వహణ,నియంత్రణకు వీలుగా ప్రతి స్నానం ఘట్టం వద్ద ప్రత్యేక అడ్వయిజరీలు ఏర్పాటు చేయాలని సిఎస్ సాయి ప్రసాద్ స్పష్టం చేశారు.నడక లేదా వాహనాలు దిగి ఆయా స్నాన ఘట్టాల వరకు ఎంత దూరం నడవాలనే దానిపై కూడా స్పష్టంగా బోర్డులను ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.దీనిపై ప్రతి రోజు పత్రికల్లో ప్రకటనలు జారీ చేయడం ద్వారా విస్తృత ప్రచారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక ఏ స్నానం ఘట్టంలో పుష్కర స్నానం చేసినా పుణ్యం వస్తుందని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా ఇప్పటి నుండే తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.అంతే తప్ప కేవలం పలానా స్నాన ఘట్టంలో స్నానం ఆచరిస్తేనే పుణ్యం వస్తుందనే అపోహను ప్రజల్లో తొలగించాలని సూచించారు.భక్తుల రద్దీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా రైలు,రోడ్డు మార్గాల్లో లక్షల్లో తరలి వచ్చే భక్తులను ఏవిధంగా క్రమ బద్ధీకరించాలనే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి మరియు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ గత పుష్కరాలకు సుమారు 4కోట్ల 80 లక్షల మంది భక్తులు రాగా వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకు ఆసంఖ్య రెట్టింపు పైగా కానుందని అంచనా వేస్తున్నట్టు వివరించారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి పోలవరం, ఏలూరు, తూర్పు,పశ్చిమ గోదావరి,కాకినాడ,బిఆర్ అంబేద్కర్ కోనసీమ 6 జిల్లాల్లో 3వేల 161 కోట్ల రూ.ల అంచనాలో 21 శాఖల ద్వారా 4వేల 695 వివిధ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు.ఇప్పటికే 60 కోట్ల రూ.ల పనులు మొదలయ్యాయని చెప్పారు. ఇకపై గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులు అందరితో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

ఈసమావేశంలో రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్,పిఆర్ అండ్ ఆర్డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే,ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోజ్,పౌర సరఫరాల శాఖ కమీషనర్ కె.కన్నబాబు,ఐఅండ్పిఆర్ డైరెక్టర్ కెఎస్. విశ్వనాధన్,ఎపి మారిటైం బోర్డు సిఇఒ ప్రవీణ్ ఆదిత్య,దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్,పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండి పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా ఈసమావేశానికి వర్చ్యువల్ గా హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, పోలవరం, ఏలూరు,తూర్పు,పశ్చిమ గోదావరి,కాకినాడ,బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు,ఎస్పిలు,ఏలూరు రేంజి ఐజిలు అశోక్ కుమార్,ఐజి రవి ప్రకాశ్,ఇంకా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుల సంక్షేమంపై జగన్‌మోహన్‌రెడ్డికి బహిరంగ సవాల్

(మొదటిపేజీ తరువాయి)

మీరు పొగాకు రైతుల కష్టాల గురించి మాట్లాడుతున్నారు, కానీ వాస్తవాలు, గణాంకాలతో బహిరంగ చర్చకు రావడం లేదు. రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఈ సవాలును స్వీకరించండి. పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ వారిని ఆదుకున్నది టీడీపీ నాయకత్వంలోని ప్రభుత్వమే. రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతిసారీ అండగా నిలిచి నిర్ణయాలు తీసుకున్న చరిత్ర టీడీపీ ప్రభుత్వానిదే. గత సంవత్సరం బర్లీ పొగాకు రైతుల నుంచి 25 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేసి, సుమారు రూ.280 కోట్లు వెచ్చించడం జరిగింది. 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు, వాణిజ్య పంట అయినప్పటికీ రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రతి కిలోకు రూ.20 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. చరిత్రలోనే ఇది ఒక కీలక నిర్ణయం. అయితే, మీ ప్రభుత్వ హయాంలో 2019లో సుమారు 124 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి కాగా, ధర కిలోకు రూ.121-123కు పడిపోయింది. అయినప్పటికీ మీ ప్రభుత్వం కేవలం 11.8 మిలియన్ కిలోలను మాత్రమే కొనుగోలు చేసి, మిగిలిన రైతులను గాలికి వదిలేసింది. తదుపరి సంవత్సరం సుమారు 128 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అయి, ధర కిలోకు రూ.123కు పడిపోయినప్పటికీ, మీ ప్రభుత్వం ఒక్క కిలో కూడా కొనుగోలు చేయలేదు. రైతులకు ఎలాంటి అదనపు ఆర్థిక సహాయమూ అందించలేదు.పొగాకు ధరల విషయంలో కూడా వాస్తవాలు ప్రజల ముందున్నాయి.



- 2019లో కేజీ రూ.142
- 2020లో రూ.140
- 2021లో రూ.161
- 2022లో రూ.192
- 2023లో రూ.248
- 2024లో కూటమి ప్రభుత్వ హయాంలో రూ.326
- 2025లో రూ.300
- 2026లో రూ.275

ప్రస్తుత సంవత్సరం టొబాకో బోర్డు లక్ష్యం 131 మిలియన్ కిలోలు కాగా, రైతులు సుమారు 241 మిలియన్ కిలోలు ఉత్పత్తి చేశారు. అధిక ఉత్పత్తితో ఇబ్బందులు ఎదురైన రైతులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం వెంటనే ముందుకొచ్చింది. సుమారు 100 మిలియన్ కిలోల పొగాకుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలోకు రూ.10 చొప్పున మొత్తం రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ సహాయం పంపిణీని రేపటి నుంచే ప్రారంభిస్తున్నాం. అంతేకాదు... అంచనాకు మించి పొగాకు వచ్చినా, దానికి కూడా ప్రతి కిలోకు రూ.10 చొప్పున సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతోపాటు, కేంద్ర ప్రభుత్వం ప్రతి పొగాకు బ్యారన్‌కు రూ.50,000 వడ్డీలేని రుణం అందిస్తోంది. ఈ వాస్తవాలన్నింటి తర్వాత కూడా పొగాకు రైతుల గురించి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగన్‌మోహన్‌రెడ్డికి లేదు. గత ప్రభుత్వ పనితీరు, కూటమి ప్రభుత్వ సహాయంపై గణాంకాలతో బహిరంగ చర్చకు రావాలని మరోసారి సవాలు చేస్తున్నాం. రైతులు గత ప్రభుత్వ పనితీరును, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పోల్చి చూడండి. ఎవరు రైతులను గాలికి వదిలేశారో, ఎవరు కష్టకాలంలో అండగా నిలిచారో ప్రజలే నిర్ణయిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## అధికారుల పనితీరుపై పరిశీలించాలి

నాను మునీంద్ర రెడ్డి

సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరితే తిప్పుకుంటున్నారు



గూడూరు (సింధూర దర్శిని) 5ఆగస్టు నెల్లూరు జిల్లా; చిల్లకూరు తాసిల్దార్ కార్యాలయంలో కడివేడు భూముల గురించి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా కార్యాలయ సిబ్బంది ఇవ్వకుండా పలుమార్లు తిప్పుకుంటున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నాను మునిరెడ్డి వినతిపత్రం అందజేశారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నాను మునిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలో ఉన్న భూముల సమాచారం కావాలని తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా ఇవ్వడం లేదని పలుమార్లు తిప్పుకుంటున్నారని ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బందిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం నిజాయితీగా పరిపాలన సాగిస్తుందని అధికారులు అవినీతిమయంగా పనిచేస్తున్నారని, అధికారులు పనితీరుపై ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



నెల్లూరు (సింధూరదర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక విఘ్నేశ్వరపురం ప్రాంతంలో జరుగుతున్న డ్రైను కాలువల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో, మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగేలా డ్రైను కాలువల నిర్మాణ పనులను పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ అనిల్ కుమార్, ఏ.ఈ లు, వార్డు సచివాలయాల కార్యదర్శులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల పై అవగాహన ర్యాలీ

హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ షరీనా




గూడూరు (సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వద్ద ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. గూడూరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ సూపర్నెంట్ షరీనా మాట్లాడుతూ తల్లి పాలు వల్ల బిడ్డకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అనారోగ్య సమస్యలు రావని అన్నారు. తల్లి పాలు ఇస్తే ముసలితనం వస్తుందని అపోహలు ఉన్నాయని వాటిని నమ్మవద్దని తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాదని తెలిపారు.

## పేద వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

గూడూరు( సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా ; స్థానిక త్యాగరాజ వీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ ఢ ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ ప్రెసిడెంట్ నిర్మల (అమరావతి హాస్పిటల్),ఎడిటర్ పవిత్ర ,విష్ణు వందన, స్నేహలత, పరంజ్యోతి, ప్రభావతి ,సుప్రజ మరియు రెడ్ సంస్థలు సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ఆచారి, జామీర్ పాల్గొన్నారు.




# ప్రజలే మా పాలనకు సర్టిఫికెట్ ఇస్తున్నారు

'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారంలో కోవూరు ఎమ్మెల్యే

బుచ్చిరెడ్డిపాళెంలో రూ.7.26 కోట్ల తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

కట్టుబడిపాళెం పరిధిలో రూ.1.63 కోట్ల అభివృద్ధి పనులు - మెగా డీఎస్సీపై వస్తున్న ఆరోపణలపై ఆగ్రహం



కోవూరు( సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా ; ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసినందుకే నేడు ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామని, ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రభుత్వ పనితీరుకు ప్రజలే సర్టిఫికెట్ ఇస్తున్నారని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని కట్టుబడిపాళెం 1వ వార్డులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు రూ.7.26 కోట్లతో పెద్దూరు, పురంధరపురం, రామచంద్రాపురం, కట్టుబడిపాళెం లేఅవుట్లు, వీకర్స్ సెక్షన్ కాలనీల్లో తాగునీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే , రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుని రాబోయే మూడేళ్లలో పరిష్కరించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు దాదాపు 99 శాతం వాగ్దానాలను రెండేళ్లలోనే అమలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం--2 కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో సేవలో, మత్స్యకారుల సేవలో, అన్నా క్యాంటీన్లు వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించామని, త్వరలో మరో 2 నుంచి 3 వేల టీచర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో బీపీసీఎల్, ఇఫ్కో కిసాన్ సెజ్‌లో భారీ పరిశ్రమలు ఏర్పాటవుతుండటంతో స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోవూరు నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు గత 27 నెలల్లో రూ.10.50కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఎమ్మెల్యే వెల్లడించారు.

**కట్టుబడిపాళెంలో రూ.1.63 కోట్ల అభివృద్ధి**

గత రెండేళ్లలో కట్టుబడిపాళెం పరిధిలో మొత్తం దాదాపు రూ.1.63 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. మున్సిపల్ శాఖ ద్వారా రూ.22.31 లక్షలతో నాలుగు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు ఐదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని రూ.5.80 లక్షలతో పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ద్వారా మొత్తం రూ.64.20 లక్షలు వెచ్చించి రెండు 100 కేవీ, రెండు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు 11 కేవీ, ఎల్‌టీవీ విద్యుత్ లైన్ల విస్తరణ, 200 విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఎస్సీ--ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 47 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లు కల్పించినట్లు తెలిపారు. సి ఎస్ ఆర్ నిధుల కింద వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.38.95 లక్షలతో హరిజనవాడ నుంచి కట్టుబడిపాళెం వరకు తాగునీటి సదుపాయం కల్పించినట్లు చెప్పారు. సొంత స్థలాలు ఉన్న 34 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 9 పేద కుటుంబాలకు రూ.7.39 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. ధర్మాదాయ, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా ఈశ్వరమ్మ ఆలయంలో రూ.30 లక్షలతో భజన మందిరాల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**బుచ్చిలో వరుసగా భారీ ప్రాజెక్టులు**

బుచ్చిరెడ్డిపాళెంలో మౌలిక వసతుల అభివృద్ధికి వరుసగా ప్రాజెక్టులు అమలవుతున్నాయని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. రూ.14.40 కోట్లతో సీఎ-67 పరిధిలో మౌలిక వసతుల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, రూ.4 కోట్లతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. రూ.2.50 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం పూర్తయిందని, బుచ్చిని గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. ఎంఆర్వో కార్యాలయ ప్రధాన రహదారి, మార్కెట్ రోడ్డు, కాజా నగర్--పీర్ల కాలువ మధ్య సీసీ డ్రెయిన్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాజా నగర్ ఉర్దూ పాఠశాలలో పదో తరగతి వరకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా స్థలం కొనుగోలు చేసి అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**డీఎస్సీపై మాట్లాడే హక్కు మీకెక్కడిది?**

మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించినప్పటికీ, దానిపైనా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. గత ఐదేళ్లలో డీఎస్సీ నిర్వహించక వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి కారణంగా అవకాశాలు కోల్పోయిన విషయాన్ని విమర్శలు చేస్తున్న వారు గుర్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ర్యాలీలు, నిరసనలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, శంకుస్థాపనలు చేసి పనులను మధ్యలోనే వదిలేసే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పలు పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నామని, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ కార్యాలయం అందుకు నిదర్శనమని అన్నారు.

## ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి క్రికెట్ పోటీలు

గూడూరు రైల్వే స్టేషన్ సూపర్నెంట్ వెంకటేశ్వరరావు



గూడూరు (సింధూరదర్శిని)5 ఆగస్టు నెల్లూరు జిల్లా; గూడూరు రైల్వే ఇన్స్టిట్యూట్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని, ఐదు రోజులపాటు పోటీలు జరుగుతాయని ఉద్యోగులందరూ క్రీడా స్ఫూర్తితో ఉండాలని గూడూరు రైల్వే స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు సూచించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆది శేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రైల్వే ఇన్స్టిట్యూట్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. ఐదు రోజులపాటు పోటీలు జరగనున్నాయి. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో 16 జట్లు పాల్గొంటున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఇన్స్టిట్యూట్ ఇటీవల నూతన కమిటీ ఎంపిక కావడం జరిగిందని వారి ఆధ్వర్యంలో ఉద్యోగులకు ఆటవిడుపుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ లోపు రైల్వే ఇన్స్టిట్యూట్ వద్ద మహిళలకు కూడా క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారని వెల్లడించారు. క్రీడాకారులందరూ ఎటువంటి విభేదాలు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, గోపి ,రైల్వే పలు విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు .






## 108లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి

గూడూరు (సింధూరదర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; 108 లోనే ఓ తల్లి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. గ్రామస్తుల వివరాల మేరకు బండి మహాలక్ష్మి మురళి అనే దంపతులు పనుల నిమిత్తం ఏరూరు గ్రామంలో రొయ్యల చెరువు దగ్గర కాపలాగా చేరారు. వీరి స్వగ్రామం చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామం గిరిజన కాలనీకి చెందినవారు. వీరికి ఇంతకుముందే ఒక పాప ఉంది అని రెండో కాన్పు పురిటి నొప్పులు అధికమవడంతో 108 చిల్లకూరు కు సమాచారం అందించారు. దీంతో ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికమవడంతో 108 సిబ్బంది ఈఎంటి కృష్ణ , పైలెట్ సనత్ మార్గమధ్యంలో పారిచర్ల వారి పాలెం దగ్గర కాన్పు జరిగేటట్టు చేయడంతో ఆ తల్లి ఆడబిడ్డ కు జన్మించింది. దీంతో తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు.

# మాతృ మరణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలి

## సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




తిరుపతి (సింధూర దర్శిని) 5 ఆగస్టు తిరుపతి జిల్లా ; జిల్లాలో ఇటీవల పెళ్లకూరు, ఎం.ఆర్. పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణాలపై సమగ్రంగా విచారణ చేపట్టి, మరణాలకు దారితీసిన కారణాలను గుర్తించి పూర్తి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మాతృ మరణాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చోటుచేసుకున్న మాతృ మరణాల వివరాలు, సంబంధిత గర్భిణులకు అందించిన వైద్య సేవలు, ప్రసవానికి ముందు మరియు ప్రసవ సమయంలో తీసుకున్న వైద్యపరమైన చర్యలు, ఆసుపత్రులకు తరలించిన విధానం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. పెళ్లకూరు, ఎం.ఆర్. పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణాలకు సంబంధించిన కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణులకు అందించిన ప్రాథమిక వైద్యం నుంచి ఉన్నత వైద్య సేవల కోసం రిఫర్ చేసిన విధానం వరకు ప్రతి అంశాన్ని పరిశీలించి, ఎక్కడైనా లోపాలు, జాప్యం లేదా సమన్వయ లోపం ఉన్నట్లయితే వాటిని స్పష్టంగా గుర్తించాలని సూచించారు. మాతృ మరణాల నివారణకు గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించడం, వారికి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది హైరిస్క్ గర్భిణులను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో సమీప ఆరోగ్య కేంద్రాలకు, తదుపరి స్థాయి ఆసుపత్రులకు సకాలంలో సిఫార్సు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను తరలించే సమయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అంబులెన్స్ సేవలు, వైద్య సిబ్బంది, సంబంధిత ఆరోగ్య కేంద్రాల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. ప్రతి మాతృ మరణాన్ని ఒక హెచ్చరికగా పరిగణించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మాతృ మరణాలపై నిర్వహించే విచారణలో వాస్తవ పరిస్థితులను సమగ్రంగా నమోదు చేసి, కారణాలు, వైద్య సేవల వివరాలు, తీసుకున్న చర్యలు, లోపాలు ఉంటే వాటి వివరాలతో కూడిన నివేదికను నిర్ణీత సమయంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, సంబంధిత వైద్యాధికారులు, కమిటీ సభ్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ చట్టం కఠినంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి( సింధూర దర్శిని) 5 ఆగస్టు తిరుపతి జిల్లా ; జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు బుధవారం ప్రీ-కన్సెప్షన్ ఢ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ మరియు జిల్లా స్థాయి ఏ ఆర్ టి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, ఈ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, స్కాన్ కేంద్రాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లింగ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆడ శిశువు సంరక్షణకు అందరు ముందుకు రావాలన్నారు. చిట్టమూరు, కెవిబిపురం, పెళ్లకూరు ,సూళ్లూరుపేట, పుత్తూరు మండలాల్లో సెక్స్ రేషియో తక్కువగా ఉండటానికి గల కారణాలను ఎక్స్పర్ట్ కమిటీ ద్వారా విశ్లేషించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా పీసీపీ ఎన్డీటీ చట్టం పరిధిలో: కొత్త స్కాన్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు 4 దరఖాస్తులు, 13 రెన్యువల్ దరఖాస్తులు,20 మార్పుల (మాడిఫికేషన్స్) దరఖాస్తులు మరియు ఏడు ఎఆర్టి సెంటర్లకు దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు. అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వున్న వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. మూడు ఎఆర్టి సెంటర్లలో సిబ్బంది మరియు రికార్డుల నిర్వహణ సరిగా లేదని ఏఆర్టి సెంటర్లను తనిఖీ చేసిన బృందం తెలపడంతో ఆ మూడు సెంటర్లకు ప్రస్తుతం అనుమతులను వాయిదా వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ. అజితా వేజెండ్ల




నెల్లూరు( సింధూరదర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల అధ్యక్షతన ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రత మరియు రోడ్డు భద్రత అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకోవాలని, బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. లైంగిక నేరస్తులపై సెక్సువల్ ఆఫెండర్ షీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదకర ప్రాంతాల మ్యాపింగ్ మరియు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని నివారణ చర్యలు చేపట్టాలని సూచనలు. సమావేశంలో జిల్లా సైబర్ వింగ్ ఆధ్వర్యంలో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్‌ల ద్వారా జరిగే మోసాలు, ఓ ఎల్ ఎక్స్ ఫ్రాడ్స్, ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటువంటి నేరాలను గుర్తించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలు మరియు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు ఇస్తూ న్యూ క్రిమినల్ లాస్ మరియు సి సి టి ఎన్ ఎస్ అప్డేట్స్ గురించి జిల్లా ఎస్పీ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.




- గ్రేవ్ కేసుల దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేసి ఛార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలి
- ప్రతి కేసులో సాంకేతిక ఆధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించి కన్విక్షన్ రేటును పెంచాలి
- డయల్-112 కాల్స్‌కు తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి వేగంగా చేరుకోవాలి.
- పి జి ఆర్ ఎస్ పిటిషన్లను సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- ఎన్ డి పి ఎస్ కేసులు, డ్రగ్స్ నియంత్రణ, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలి
- రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అనుమానిత ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, డ్రోన్ సర్వైలెన్స్‌ను మరింత విస్తృతంగా నిర్వహించాలి
- ప్రజల భాగస్వామ్యంతో ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచేందుకు అవగాహన కల్పించాలి
- మిస్సింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి వేగవంతమైన చర్యలు చేపట్టాలి
- ప్రతి అధికారి గ్రామాల సందర్శనలు నిర్వహించి స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలి
- రాత్రి గస్తీలను ముమ్మరం చేసి నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి

అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసులు, హత్య, రేప్, ప్రాపర్టీ నేరాలు, వాహన దొంగతనాలు, మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 జతీ్రా.జ. కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలు, పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్, ఎన్ డి పి ఎస్ కేసుల దర్యాప్తు, రికవరీలు మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై సర్కిల్ వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు తగిన దిశానిర్దేశం చేశారు. జులై మాసంలో గుడ్ వర్క్ చేసిన ఆఫీసర్స్, సిబ్బందికి రివార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి ప్రసన్న యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ నిర్వహించి, బాధితులను గుర్తించడం, రక్షించడం, చట్టపరమైన చర్యలు చేపట్టే విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లా వన్ స్టాప్ సెంటర్ (సఖి) ప్రతినిధి శ్రీమతి షెహనాజ్ మహిళలపై జరిగే హింస, బాధిత మహిళలకు అందించాల్సిన కౌన్సెలింగ్ సేవలు, వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందుబాటులో ఉన్న వైద్య, న్యాయ, మానసిక మరియు పునరావాస సేవల గురించి అధికారులకు వివరించారు. జిల్లా ఎస్. పి మహిళల భద్రత విషయం లో చూపిస్తున్న చొరవను ప్రశంశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) . సౌజన్య , అడిషనల్ ఎస్పీ అప్పా రావు , జిల్లాలోని డిఎస్పీ లు శ్రీనివాస రావు, రమణ కుమార్, గిరిధర్, చంద్ర మోహన్, వేమా రెడ్డి సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చిల్లకూరు పిఎసిఎస్‌కు ఎక్సలైన్స్ అవార్డు అభినందనీయం

## నానాజీని ఘనంగా సత్కరించిన చిల్లకూరు పిఎసిఎస్ పాలకవర్గం



గూడూరు (సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; చిల్లకూరు పిఎసిఎస్ కి ప్రతిష్టాత్మక అవార్డు - ప్రోత్సాహించిన పెంచలకోన మాజీ చైర్మన్ తానంకి నానాజీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఆప్తకాబ్ 63వ వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి "ఎక్సలెన్స్ అవార్డు" లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీనీ చిల్లకూరు పిఎసిఎస్ పాలకవర్గం అధ్యక్షులు కొండా రామచంద్రారెడ్డి, రాజానేని రామానాయుడు( సీఈవో) కొండూరు రాధాకృష్ణ కృష్ణపట్నం మల్లేశ్వరయ్య మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘం అభివృద్ధికి, రైతులకు సేవలు అందించే క్రమంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సలహాలు, సూచనలు తో మరియు తానంకి నానాజీ అందించిన నిరంతర సహకారం, సలహాలు మరియు ప్రోత్సాహం ఎంతో అమూల్యమైనవని పేర్కొన్నారు. తమ వెంటే ఉంటూ ముందడుగు వేయించినందుకు ఆయనకు ప్రత్యేకంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తానంకి నానాజీ మార్గదర్శకత్వంలో, అందరి సమష్టి కృషితో చిల్లకూరు పిఎసిఎస్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప పురస్కారాలు సాధించి, రైతు సంక్షేమానికి మరింత కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# కాణిపాకంలో హుండీ లెక్కింపు

## ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ చైర్మన్ మణి

కాణిపాకం (సింధూర దర్శిని) 5 ఆగస్టు చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 21 రోజులకు రాబడిన

ఆదాయం - 1,67,49,621/- రూపాయలు,

బంగారం :-25.గ్రాములు

వెండి : 410 గ్రాములు,

గో సంరక్షణ హుండీ ద్వారా - 28,973/- రూపాయలు.

నిత్య అన్నదానం హుండీ ద్వారా - 1,85,552/- రూపాయలు.

//ఫారిన్ కరెన్సీ//

U.S.A -828. Dollars.
UAE -420. Dirhams.
Singapore -2. Dollars.
Malaysia -11. Ringgits
Saudi - 20. Riyals.
Australia -260. Dollars.
Canada - 20. Dollars.
England - 30. Pounds.
Euro - 265. Euro.
Kuwait - 185. Dinars.

ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ట్రస్ట్ బోర్డు సభ్యులు అనసూయ, శివప్రసాద్, నరేష్, సుధాకర్ రెడ్డి, డిఈఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషన్ చిట్టెమ్మ, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దివాకర్, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ బెదిరింపుల నియంత్రణకు కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు

**డీప్‌ఫేక్‌లపై ఐటీ రూల్స్ సవరణ**

**నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు పార్లమెంట్‌లో కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్ సమాధానం**

**సిసి పిడబ్ల్యుసి పథకం కింద రాష్ట్రాలకు రూ.132.93 కోట్ల ఆర్థిక సాయం**

**33 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు**

**24,600 మందికి పైగా పోలీసు, న్యాయాధికారులకు శిక్షణ**



నెల్లూరు( సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా ; సైబర్ బెదిరింపులు (సైబర్‌బుల్లీయింగ్), ఆన్‌లైన్ వేధింపులు, డీప్‌ఫేక్‌లు, గుర్తింపు దుర్వినియోగం, డాక్సింగ్, ట్రోలింగ్ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్ వెల్లడించారు. నెల్లూరు లోక్‌సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్‌లో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు మంత్రి బుధవారం సమాధానం ఇచ్చారు.

**ఐటీ చట్టం, నిబంధనల ద్వారా రక్షణ**

దేశంలో ఇంటర్నెట్‌ను సురక్షితంగా, జవాబుదారీతనంతో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళలు, చిన్నారులతో సహా అందరు వినియోగదారులకు అసభ్యకర, అశ్లీల కంటెంట్ రహిత ఇంటర్నెట్‌ను అందించడమే లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నిబంధనలు-2021 ద్వారా అశ్లీల, బాలలకు హానికరమైన, గోప్యతకు భంగం కలిగించే, లింగవివక్షతో కూడిన కంటెంట్‌ను నియంత్రించేలా సోషల్ మీడియా వేదికలపై స్పష్టమైన నియమాలు విధించినట్లు వివరించారు. నిబంధనలను పాటించని సంస్థలు సెక్షన్ 79 కింద లభించే మినహాయింపును కోల్పోయి, చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**డీప్‌ఫేక్‌లపై సవరించిన నిబంధనలు**

2026 ఫిబ్రవరి 10న ఐటీ నిబంధనలను సవరించి, డీప్‌ఫేక్‌లు సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రూపొందించిన కంటెంట్ వల్ల కలిగే హానిని అరికట్టేందుకు నియంత్రణ చట్రాన్ని బలోపేతం చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సవరణల ప్రకారం, అశ్లీలమైన, తప్పుదోవ పట్టించే, వ్యక్తుల పేర్లతో నకిలీ ఖాతాల నిర్వహణ (ఇంపర్సనేషన్), చిన్నారులకు హానికరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంటెంట్‌ను నిరోధించేందుకు ఇంటర్మీడియరీలు, పెద్ద సోషల్ మీడియా వేదికలు తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత-2023, పోక్సో చట్టం-2012 వంటి చట్టాల కింద సంబంధిత అధికారులకు నివేదించాలని నిర్దేశించినట్లు వెల్లడించారు.

**గుర్తింపు తెలియకుండా ఫిర్యాదు చేసే అవకాశం**

అన్ని రకాల సైబర్ నేరాలను నివేదించేందుకు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4 సి) ఆధ్వర్యంలో 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్' ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే సైబర్ నేరాలను వ్యక్తిగత వివరాలు వెల్లడించకుండా ఫిర్యాదు చేసేందుకు "రిపోర్ట్ ఉమెన్/చైల్డ్ రిలేటెడ్ క్రైమ్" మాడ్యూల్‌లో ప్రత్యేక 'రిపోర్ట్ అనానిమస్‌లీ' ఆప్షన్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అనుమానాస్పద వెబ్‌సైట్ లింకులు, వాట్సాప్/టెలిగ్రామ్ నంబర్లు, ఫోన్ నంబర్లు, ఇమెయిల్ ఐడీలు, డీప్‌ఫేక్‌లు, సోషల్ మీడియా లింకులపై రిపోర్టు చేసేందుకు 'రిపోర్ట్ అండ్ చెక్ సస్పెక్ట్' మాడ్యూల్‌ను కూడా ప్రవేశపెట్టినట్లు వివరించారు.

**శిక్షణ, అవగాహన కార్యక్రమాలు**

మహిళలు, చిన్నారులపై సైబర్ నేరాల నివారణ పథకం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రూ. 132.93 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేంద్రం విడుదల చేసినట్లు మురుగన్ తెలిపారు. ఈ నిధులతో సైబర్ ఫోరెన్సిక్-కమ్-ట్రైనింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు, జూనియర్ సైబర్ కన్సల్టెంట్ల నియామకం, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయాధికారులకు శిక్షణ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 33 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సైబర్ ఫోరెన్సిక్-కమ్-ట్రైనింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి రాగా, 24,600 మందికి పైగా పోలీసు సిబ్బంది, న్యాయాధికారులు, ప్రాసిక్యూటర్లకు సైబర్ నేరాల దర్యాప్తు, ఫోరెన్సిక్స్‌పై శిక్షణ అందించినట్లు తెలిపారు. సైబర్ నేరాల నివారణతో పాటు ప్రజల్లో డిజిటల్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని I4 సి , దేశవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకేఎస్ విద్యార్థులకు సైబర్ హైజీన్ శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు 'హ్యాండ్‌బుక్ ఫర్ అడోలసెంట్స్/స్టూడెంట్స్', మహిళల్లో అవగాహన పెంచేందుకు 'సైబర్ సెక్యూరిటీ హ్యాండ్‌బుక్ ఫర్ మహిళా సురక్ష'లను I4 సి విడుదల చేసినట్లు వివరించారు. అలాగే, సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు 'ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ 'ప్రాజెక్టును ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి:ఏఐటీయూసీ నాయకులు

**11 నెల కాలంగా వేతనాలను చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య - బద్వేలు ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్**



బద్వేలు సింధూర దర్శిని: ఏఐటీయూసీ పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కై పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ పోరుమామిళ్ల పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు విభజించు పాలించు అనే విధంగా ఆఫీస్ నిర్వాహకులకు 11 నెలలు లైటింగ్ విభాగంలో పనిచేసే వాళ్ళకి తొమ్మిది నెలలు పారిశుద్ధ్య పనులు చేసే వారికి 8 నెలలు వేతనాలు ఇవ్వకపోతే వారు ఏమి తిని బ్రతకాలి అని వారు ప్రశ్నించారు పని చేయించుకునే షార్ధ వేతనాలు చెల్లించడంలో షార్ధ లేదు అని అన్నారు సుప్రీం కోర్ట్ గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరితే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలు ఇచ్చి వారి చేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కూడా లేక వారి కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య పాలైతే మరణించడం తప్ప వేరే గత్యంతరం లేదని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి కార్మికుడికి న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే లేదని అన్నారు పోరుమామిళ్ల కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజులలో సమ్మె తప్పదని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు జివిల్ నరసింహ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేష్ ఓబులమ్మ శారద గురయ్యా బాలయ్య ఆంథోనీ తదితర కార్మికులు పాల్గొన్నారు,

# నెలబల్లి రెట్టపల్లిలో తల్లిపాల వారోత్సవాలు:ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి



గూడూరు( సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా చిల్లకూరు మండల పరిధిలోని నెల బల్లి రెట్టపల్లి ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ షేక్. మెహబూబి ఆధ్వర్యంలో గర్భవతులను , బాలింతలను , తల్లలను సమావేశపరిచి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ షేక్. మెహబూబి మాట్లాడుతూ గర్భవతులు ప్రసవించిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలి. ముర్రిపాలు బిడ్డకు మొదట టీకాగా పనిచేస్తాయి. బిడ్డకు కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. గ్లూకోస్ వాటర్ , తేనె వంటి పదార్థాలు బిడ్డకు ఇవ్వకూడదు. కనీసం బిడ్డకు తల్లిపాలు రెండు సంవత్సరాలు కచ్చితంగా ఇవ్వాలి. బిడ్డకు డబ్బా పాలు వాడకూడదు. బిడ్డకు పాలు కూర్చొని ఇవ్వాలి. పడుకొని బిడ్డకు ఎట్టి పరిస్థితిలోనూ పాలు ఇవ్వకూడదు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ రాదు. క్యారెట్ , బీట్రూట్ వంటివి పాల ఉత్పత్తిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. రేణుకమ్మ, హెల్త్ సూపర్వైజర్ అన్నపూర్ణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మస్తానమ్మ , లీలావతి, హెల్పర్ మమత ,ఆశావర్కర్ సుబ్బమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాల కల్పనకు వాహనాల ప్రారంభం

**జిల్లా కలెక్టర్ హిమాన్ష్ను శుక్ల**

నెల్లూరు (సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్‌కు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 30 మంది వేస్ట్ పిక్కర్స్‌కు చెత్త సేకరణ వాహనాలను జిల్లా కలెక్టర్ హిమాన్ష్ను శుక్ల జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. విజయకుమార్ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కాల్వపల్లి సహదేవయ్య మాట్లాడుతూ, నవజీవన్ సంస్థ గత 30 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ఆరోగ్యం, విద్య, ఆర్థికాభివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2,059 మంది వేస్ట్ పిక్కర్స్ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి సహకారంతో చేతితో పారిశుధ్య నిర్వహణ విధానం నుంచి యాంత్రిక పారిశుధ్య విధానానికి మార్పు తీసుకురావడంలో సంస్థ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాములుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు విక్టోరియా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విజయ్ భాస్కర్, కోఆర్డినేటర్ పెంచలయ్య, సంస్థ ప్రతినిధులు,పి4 ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్ వై ఓ. నందన్**



నెల్లూరు( సింధూర దర్శిని) 5 ఆగస్టు నెల్లూరు జిల్లా; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ శానిటేషన్ విభాగంతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా శానిటేషన్ సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ - ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ 100% నిర్వహించుటకు అవసరమగు శానిటేషన్ విభాగము సేవలను ఉపయోగించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ బ్లాక్ స్పాట్లు లేకుండా చర్యలు చేపట్టి సదరు స్థానంలో గ్రీన్ స్పాట్ లుగా చేయాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ట్రేడ్ లైసెన్సులు వసూళ్ల వేగవంతం చేయాలని నగరంలో వ్యాపార లావాదేవీలు జరుగు షాపులను గుర్తించి వాటికి ట్రేడ్ లైసెన్సు లు విధించాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా కాలువలలో పూడికతీయుట పనులు చేపట్టి వర్షపు నీరు సాఫీగా పారుదల జరుగునట్లు పర్యవేక్షించాలని, జంక్షన్ల వద్ద చౌక్ పాయింట్లను గుర్తించి అక్కడ చెత్త నిలువకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్, వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుడికి న్యాయం చేయాలి

**కె.వి పిఎస్ నాయకులు డిమాండ్**

గూడూరు (సింధూరదర్శిని)5 ఆగస్టు నెల్లూరు జిల్లా; సైదాపురం మండలం అనంతమడుగు గ్రామ అరుంధతీయవాడకు చెందిన లేబాక రాజా అనే వ్యక్తి.. జోగిపల్లి ప్రాంతంలోని ఓ మైన్ లో జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో భాగంగా వెల్డింగ్ వైరు కనిపించకపోవడంతో మైన్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళి కొట్టారని బాధితులు వాపోతున్నారు. గాయపడ్డ రాజా గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇది తెలుసుకున్న కె.వి.పి.ఎస్ నాయకులు ఆసుపత్రికి వెళ్ళి బాధితుడు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నాయకులు ఎంబేటి చంద్రయ్య,అడపాల ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ..రాజాను అకారణంగా పోలీసులు కొట్టడం సరికాదన్నారు. దొంగతనం చేయక పోయినా చేశాడని దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, పామంజి మణి తదితరులు పాల్గొన్నారు.



# శరీరానికి 'కరెంట్' లాంటి ఎలక్ట్రోలైట్స్.. ఇవి లోపిస్తే ఏమవుతుందో తెలుసా?

శరీరంలోని వ్యవస్థల పనితీరుకు ఎలక్ట్రోలైట్స్ అత్యంత కీలకం – కండరాల నొప్పులు, నీరసం వంటివి ఎలక్ట్రోలైట్ లోపానికి సంకేతాలు

సోడియం, పొటాషియం, కాల్షియం లాంటివి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్స్ – రోజూ తీసుకునే సమతుల్య ఆహారం ద్వారానే వీటిని భర్తీ చేసుకోవచ్చు

అధిక చెమట, అనారోగ్యం సమయంలో వీటిని తిరిగి పొందడం ముఖ్యం



మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం. ఈ యంత్రం సక్రమంగా పనిచేయాలంటే కొన్ని పోషకాలు అత్యవసరం. వాటిలో ముఖ్యమైనవి ఎలక్ట్రోలైట్స్. మనం తరచూ వినే ఈ మాట వెనుక మన ఆరోగ్యానికి సంబంధించిన కీలక రహస్యం దాగి ఉంది. శరీరంలోని ప్రతి కణం, అవయవం సక్రమంగా పనిచేయడానికి ఈ ఎలక్ట్రోలైట్స్‌ను ఒక 'కరెంట్' లాగా భావించవచ్చు. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడటం నుంచి గుండె, కండరాలు, నరాల పనితీరును నియంత్రించడం వరకు ఎన్నో కీలక విధులను నిర్వర్తిస్తాయి.

**ఎలక్ట్రోలైట్స్ లోపం లక్షణాలు ఎలా ఉంటాయి?**

శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు తగ్గినప్పుడు కొన్ని స్పష్టమైన లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. కండరాలు తరచూ పట్టేయడం (జతీుఎజూం) అకారణంగా అలసట, బలహీనత తల తిరగడం, కళ్లు బైర్లు కమ్మడం గుండె స్పందన అసాధారణంగా ఉండటం (వేగంగా లేదా నెమ్మదిగా కొట్టుకోవడం) వికారంగా అనిపించడం, వాంతులు చేతులు, కాళ్లలో తిమ్మిర్లు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదు.

సాధారణంగా వేసవిలో అధికంగా చెమట పట్టినప్పుడు, వాంతులు, విరేచనాలు అయినప్పుడు లేదా సరైన పోషకాహారం తీసుకోనప్పుడు శరీరం ఎలక్ట్రోలైట్స్‌ను కోల్పోతుంది.

ప్రధాన ఎలక్ట్రోలైట్స్ – వాటి విధులు, ఆహార వనరులు

మన శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఎలక్ట్రోలైట్స్, అవి లభించే ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

1. సోడియం: శరీరంలో నీటి సమతుల్యత, రక్తపోటు నియంత్రణ, నరాలు, కండరాల పనితీరుకు కీలకం.
ఆహారాలు:ఉప్పు, మజ్జిగ, పాలు, పెరుగు,సముద్ర చేపలు
2. పొటాషియం: గుండె స్పందనను క్రమబద్ధీకరించడం, కండరాల సంకోచం, రక్తపోటు నియంత్రణ.
ఆహారాలు: అరటిపండు, కొబ్బరి నీరు, బంగాళాదుంప, టమాటా, పాలకూర, చిలగడదుంప, బీన్స్.
3. కాల్షియం: ఎముకలు, దంతాల దృఢత్వానికి, రక్తం గడ్డకట్టడానికి, కండరాల పనితీరుకు అవసరం.
ఆహారాలు: పాలు, పెరుగు, పనీర్, చీజ్, రాగి, నువ్వులు, టోఫు.
4. మెగ్నీషియం: శరీరంలో శక్తి ఉత్పత్తి, కండరాల సడలింపు, గుండె, నరాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.
ఆహారాలు: జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు, ఓట్స్, పాలకూర, పప్పుధాన్యాలు.
5. క్లోరైడ్ : శరీర ద్రవాల సమతుల్యతను కాపాడటం, జీర్ణక్రియకు అవసరమైన ఆమ్లాల ఉత్పత్తికి సహాయపడుతుంది.
ఆహారాలు: ఉప్పు, టమాటా, సెలరీ, ఆలివ్, సముద్రపు మొక్కలు.
6. ఫాస్ఫేట్: ఎముకల బలం, శక్తి ఉత్పత్తి (ూఖా), కణాల పెరుగుదలకు అత్యవసరం.
ఆహారాలు: గుడ్లు, చేపలు, చికెన్, పాలు, పెరుగు, పప్పుధాన్యాలు, నట్స్.

**ఆరోగ్య సూచనలు**

ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను కాపాడుకోవడం చాలా సులభం. రోజూ తగినంత నీరు తాగాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఉప్పును మితంగా వాడాలి. అధిక ఉప్పు ఆరోగ్యానికి హానికరం. ఎక్కువగా చెమట పట్టినప్పుడు లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటివి తీసుకోవాలి.

మొత్తం మీద, ఆరోగ్యకరమైన ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు.. బలమైన గుండెకు, ఆరోగ్యకరమైన కండరాలకు, చురుకైన మెదడుకు పునాది వేస్తాయి. మనం రోజూ తీసుకునే ఆహారంపై కాస్త శ్రద్ధ పెడితే సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# అజిత్ అగార్కర్ మార్పు తప్పదా?

## అతడి స్థానంలో మరో మాజీ స్టార్ ప్లేయర్!

అజిత్ అగార్కర్ స్థానంపై అనిశ్చితి – అతడి స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ వస్తాడని ప్రచారం

రోహిత్ భవిష్యత్తు అంశం కీలకంగా మారిన వైనం – లార్డ్స్ వన్డేలో రోహిత్ సెంచరీతో మారిన సమీకరణాలు





భారత క్రికెట్‌లో మరో కీలక మార్పుకు రంగం సిద్ధమవుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. జట్టు ఎంపిక బాధ్యతలు చేపట్టిన అజిత్ అగార్కర్ భవితవ్యంపై సందిగ్ధత నెలకొంది. ఆయన స్థానంలో భారత మాజీ స్టార్ వీవీఎస్ లక్ష్మణ్‌ను తీసుకురావాలని బీసీసీఐ పెద్దలు ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. రోహిత్‌శర్మ భవిష్యత్తు చుట్టూ జరిగిన పరిణామాలు కూడా ఈ చర్చకు బలం చేకూర్చినట్టు తెలుస్తోంది. బీసీసీఐ ప్రధాన ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా అజిత్ అగార్కర్ ఒప్పందం జూన్ 2026తో ముగిసింది. ఆ తర్వాత బోర్డు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఆయన కొనసాగుతారనే ప్రచారం జరుగుతూ వచ్చింది. కానీ, ఇప్పుడు అనూహ్యంగా కొత్త ముఖాన్ని తీసుకురావాలనే ఆలోచన సాగుతున్నట్టు సమాచారం. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అధిపతి వీవీఎస్ లక్ష్మణ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్ రోహిత్ శర్మకు చివరిదని ముందుగా ప్రచారం జరిగింది. ఆ తర్వాతి సిరీస్‌లకు అతణ్ని పక్కన పెట్టే అంశంపై అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ, గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యంతో చర్చించినట్టు కథనాలు వెలువడ్డాయి. అయితే లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు ముందు అదే రోహిత్ చివరి మ్యాచ్ అవుతుందనే వార్త బయటకు వచ్చింది. ఆ మ్యాచ్‌లో రోహిత్ సెంచరీతో మెరవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఎంపిక కమిటీపై ఒత్తిడి పెరిగినట్టు చెబుతున్నారు. లార్డ్స్ వన్డే తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టమైన ప్రకటన చేశారు. రోహిత్ ఇంకా జట్టు ప్రణాళికల్లో భాగమేనని చెప్పారు. అతడు ఇంకా కొంత కాలం భారత జట్టుకు ఆడతాడని వెల్లడించారు.

ఈ ప్రకటనకు ముందు అగార్కర్‌తో సంప్రదింపులు జరగలేదని కూడా వార్తలు వచ్చాయి. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ పది మ్యాచ్‌ల్లో ఎనిమిది ఓటములు చవిచూసింది. ఈ ప్రదర్శనపై సమీక్ష సమావేశం నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఇంగ్లండ్ పర్యటన తర్వాత సమావేశం జరగాల్సి ఉన్నా ఇప్పటికీ నిర్వహించలేదు. ఇప్పటికే భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లిపోయింది. దీంతో ఆ సమావేశం ఎప్పుడు జరుగుతుందనే ఆసక్తి నెలకొంది.

# 2028 నాటికి పాలిమర్ నోట్లు తీసుకురావడమే లక్ష్యం: ఆర్‌బీఐ



భారత్‌లో పాలిమర్ కరెన్సీ నోట్లను 2028 ఆర్థిక సంవత్సరం నాటికి చలామణిలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ప్రస్తుతం పాలిమర్ నోట్లపై క్షేత్ర స్థాయి పరీక్షలు కొనసాగుతున్నాయని చెప్పారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన మల్హోత్రా.. మార్కెట్‌లోకి తీసుకొచ్చే ముందు పాలిమర్ నోట్ల పని తీరును పూర్తిగా పరిశీలిస్తామని వెల్లడించారు. ఫలితాలను విశ్లేషించిన తర్వాతే విస్తృత స్థాయిలో చలామణిపై తుదినిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల రూ.10, రూ.20 విలువైన పాలిమర్ నోట్ల క్షేత్రస్థాయి పరీక్షలకు ఆర్‌బీఐ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో విలువలో 100 కోట్ల నోట్లు విడుదల చేసి వాటి మన్నిక, భారత వాతావరణ పరిస్థితులకు అనుకూలతను పరిశీలించనున్నారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువకాలం మన్నుతాయని ఆర్‌బీఐ పేర్కొంది. వీటిలో పారదర్శక విండోలు, అధునాతన భద్రతా ఫీచర్లు ఉండటంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కూడా ఉపయోగపడతాయని తెలిపింది. అయితే ప్రస్తుతం కాగితపు నోట్లను పూర్తిగా తొలగించే ప్రతిపాదన లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్లు ప్రవేశపెడితే అవి ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లతో పాటు చలామణిలో కొనసాగనున్నాయి.

# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు.. ఆర్‌బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలపై చర్చ

దీనిపై ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందన్న ఆర్‌బీఐ

నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనన్న ఆర్‌బీఐ గవర్నర్

ఈ అంశం ఇంకా ప్రారంభ చర్చల్లోనే ఉందని స్పష్టీకరణ

ఎండీఆర్ సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేమని వ్యాఖ్య




యూపీఐ లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అంశంపై ఇప్పుడే నిర్ణయానికి రావడం తొందరపాటవుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయాలంటే దాని నిర్వహణ వ్యయాన్ని ఎవరో ఒకరు భరించాల్సిందేనని, అయితే ఆ భారం నేరుగా సాధారణ వినియోగదా రులపైనే పడుతుందని ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ద్రవ్య విధాన సమీక్ష అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐపై ఎండీఆర్ అంశం ఇంకా ప్రారంభ దశలోనే ఉందన్నారు. ప్రభుత్వం చట్ట సవరణ ప్రక్రియలో ఉందని, తుది నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని చెప్పారు. "వ్యవస్థ నిర్వహణకు ఖర్చు తప్పదు. ఆ ఖర్చును ఎవరో ఒకరు చెల్లించాల్సి ఉంటుంది. కానీ అది సాధారణ వినియోగదారుడే చెల్లిస్తాడని చెప్పలేం. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలోనే ఆ వ్యయం భరించే అవకాశం కూడా ఉంటుంది" అని మల్హోత్రా వివరించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్' చట్ట సవరణ బిల్లు ద్వారా యూపీఐ, రూపే వంటి డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశానికి చట్టపరమైన వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నోటిఫై చేసిన డిజిటల్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు లేదా చెల్లింపు సేవల సంస్థలు ఎండీఆర్ వసూలు చేయలేవు. ప్రతిపాదిత సవరణ అమల్లోకి వస్తే ఏ చెల్లింపు విధానాలకు ఛార్జీలు ఉండాలి, వేటికి మినహాయింపు ఇవ్వాలి అనే విషయాన్ని ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించే అవకాశం ఉంటుంది. అయితే రోజువారీ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే స్పష్టం చేశాయి. రూ.2,000కు పైబడిన వ్యాపార చెల్లింపులపై మాత్రమే ఎండీఆర్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారని, పాలు, కూరగాయలు, కిరాణా వంటి చిన్న మొత్తాల యూపీఐ చెల్లింపులు యథాతథంగా ఉచితంగానే కొనసాగే అవకాశముందని తెలిపాయి. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీలపై ఎండీఆర్ అమల్లో ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో ఆ వ్యయాన్ని వ్యాపారులే భరిస్తున్నారు. యూపీఐ విషయంలో కూడా తుది విధానం ఎలా ఉండాలనే దానిపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆర్‌బీఐ కూడా ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రతిపాదనను ప్రకటించలేదని గవర్నర్ స్పష్టం చేశారు.

# అమెరికాలో భారతీయుల ఘనత..

ఆగస్టు 15ను 'ఇండియా డే'గా ప్రకటిస్తూ మసాచుసెట్స్ గవర్నర్ ఉత్తర్వులు!

ప్రవాస భారతీయుల సేవలకు గుర్తింపుగా గవర్నర్ మౌరా హీలీ ప్రకటన

బోస్టన్ నగరంలోనూ 'ఇండియా డే'గా పాటిస్తూ మేయర్ ఉత్తర్వులు

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భారత సంఘాల సన్నాహాలు



అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు అరుదైన గౌరవం దక్కింది. మసాచుసెట్స్ రాష్ట్రంలో ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీని 'ఇండియా డే'గా అధికారికంగా జరపాలని ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక, సాంస్కృతిక ప్రగతిలో భారతీయ సమాజం పోషిస్తున్న కీలక పాత్రకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన జారీ చేశారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఆవిర్భవించిందని గవర్నర్ తన ప్రకటనలో కొనియాడారు. వైద్యం, టెక్నాలజీ, విద్య, వ్యాపారం వంటి రంగాల్లో ఇండియన్–అమెరికన్లు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అమెరికాలో నివసిస్తున్న 50 లక్షల మంది సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 3.6 కోట్ల మంది ప్రవాస భారతీయుల పాత్రను ఆమె గుర్తుచేశారు. మరోవైపు, బోస్టన్ నగర మేయర్ మిషెల్ వూ కూడా ఆగస్టు 15ను 'ఇండియా డే'గా ప్రకటిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.బోస్టన్‌లో కొత్తగా భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆమె స్వాగతించారు. గవర్నర్, మేయర్ల నిర్ణయంపై 'ఇండియా అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్' (ఐఏజీబీ) వంటి భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోస్టన్ హార్బర్ వద్ద భారీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అమెరికా గడ్డపై భారతీయ సమాజానికి లభించిన ఈ గౌరవం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# మీ పూర్తి చర్మ, జుట్టు సౌందర్యం కోసం నెయ్యిని ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా?



దేశి నెయ్యి లేదా స్పష్టీకరించిన వెన్న ఆయుర్వేదంలో విడదీయరాని బంధం ఉంది. అలాగే, నెయ్యి ఆరోగ్యకరమైన లక్షణాల గురించి అందరికీ తెలుసు. అయితే దీన్ని సౌందర్య సాధనంగా ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా? దేశీ నెయ్యి భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయంలో విడదీయరాని బంధం ఉంది. ఇది అనేక ఆచారాలలో ఉపయోగించబడుతుంది మరియు దీనిని చాలా పవిత్రంగా భావిస్తారు. దేశి నెయ్యి ఆవు పాలు నుండి తయారవుతుంది, నెయ్యి సానుకూలతకు సంకేతం అని నమ్ముతారు. ఇది మన ఆరోగ్యానికి గొప్పది, ఇది వ్యాధులతో పోరాడటమే కాకుండా మన జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. మన ఆరోగ్యానికి నెయ్యి ఎంత ముఖ్యమో, సమానంగా, మన చర్మానికి కూడా ఇది ముఖ్యం. ఇది చర్మం మరియు జుట్టు రెండింటికీ కొన్ని మాయా ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దేశీ నెయ్యి విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా లభిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండి ఉంటుంది, ఇది చర్మం మరియు జుట్టు రెండింటికి తేమ మరియు ఆర్ద్రీకరణను అందిస్తుంది. మన జుట్టు మరియు ముఖం మీద దేశీ నెయ్యి వాడటం వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. నెయ్యి అద్భుతమైన లిప్ బామ్ ఔషధతైలం పెదవి చాలా పొడిగా ఉన్నా, పెదవి పగుళ్లతో ఉన్నా? మీరు ఏ లిప్ బామ్ ధరించినా, ప్రయోజనం లేకపోతే ఒక చెంచా నెయ్యి తీసుకొని మీ పెదవులపై రాయండి. రాత్రి పడుకునే ముందు, పెదవులపై నెయ్యిని రుద్దండి. ఇలా చేయడం వల్ల రెండు రోజుల్లో పెదవి పాలిపోతుంది, మరియు ఒక వారంలోనే పెదవి కోలుకుంటుంది. బాడీ క్రీమ్‌గా నెయ్యిని ఎలా ఉపయోగించాలి చర్మాన్ని తేమగా ఉంచడంలో నెయ్యి ప్రభావవంతంగా ఉంటుంది. స్నానం చేసే ముందు, కొద్దిగా నెయ్యిని వేసి మీ చర్మంపై రాయండి, తద్వారా మీ చర్మం చాలా మృదువుగా ఉంటుంది. శీతాకాలంలో పొడి చర్మం ఉన్నవారికి ఇది ఉత్తమమైన బాడీ క్రీమ్. నెయ్యిని ఎప్పుడైనా బాడీ క్రీమ్‌గా ఉపయోగించవచ్చు. మోకాలి మరియు మోచేయి ప్రాంతాన్ని నలుపు తొలగించండి కొంతమందికి మోకాలు మరియు మోచేతులు మరియు మణికట్టు చాలా నల్లగా ఉంటాయి. మీరు నెయ్యి మరియు టీ ట్రీ ఆయిల్ కలిపితే, ఈ నల్ల రంగు క్రమంగా అదృశ్యమవుతుంది. మేకప్ రిమూవర్ మేకప్ చర్మానికి హాని కలిగిస్తుంది, కాబట్టి మీరు ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే మేకప్ రిమూవర్ గా ఉపయోగించుకోండి. నెయ్యిని మేకప్ రిమూవర్‌గా ఉపయోగించవచ్చు. నెయ్యికి కొద్దిగా విటమిన్ ఇ వేసి కలపాలి మరియు మేకప్ రిమూవర్ గా వాడండి. పాదాలు పగుళ్లు ఉంటే మీ పాదంలో పగుళ్లు ఉంటే, దాన్ని తొలగించడానికి నెయ్యిని ఉపయోగించవచ్చు. పడుకునే ముందు, మీ పాదాలను శుభ్రపరచండి మరియు



తుడిచివేయండి, నెయ్యిని పాదాలకు అప్లై చేసి మసాజ్ చేసి , సాక్స్ వేసుకోండి (సాక్స్ వదులుగా ఉంచండి, లేకపోతే రక్త ప్రసరణను అడ్డుకుంటుంది). మీరు ఈ చిట్కాలను పాటిస్తే, అందమైన అడుగులు మీదే అవుతాయి. జుట్టు సంరక్షణ కోసం నెయ్యి నెయ్యి కఠినమైన జుట్టును వదిలించుకోవడానికి మరియు మృదువైన, పచ్చని జుట్టును పొందడానికి ఉపయోగపడుతుంది. మీరు 2 టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె తీసుకుని, అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యిని వేసి బాగా మిక్స్ చేసి తలకు అప్లై చేయాలి. 20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత తలస్నానం చేయండి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల మీకు ఆకర్షణీయమైన జుట్టు లభిస్తుంది. మీ జుట్టు మరియు ముఖం మీద దేశీ నెయ్యి వాడటం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. నీరసమైన మరియు పొడి జుట్టు కోసం దేశీ నెయ్యి ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు విటమిన్ ఎ మరియు డి వంటి కొన్ని ముఖ్యమైన విటమిన్లు, ఇది మీ జుట్టు తంతువుల మందకొడిగా మరియు కరుకుదనం చికిత్సకు సహాయపడుతుంది. ఇది మీ దెబ్బతిన్న వెంట్రుకలను కేవలం ఒకటి లేదా రెండు ఉపయోగాలతో పోషిస్తుంది మరియు తేమ చేస్తుంది. ఎలా ఉపయోగించాలి కొన్ని టేబుల్‌స్పూన్ల స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని రెండు చుక్కల తేనెతో కలపండి మరియు మీ జుట్టు పొడవుతో సహా మీ నెత్తిమీద ముసుగుగా వర్తించండి. కొద్దిసేపు ఉంచండి మరియు చల్లటి నీటితో కడగాలి. తేనె సహజమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది, ఇది నెయ్యితో కలిపి మాయా ఫలితాలను చూపుతుంది. ఈ ముసుగు మీ జుట్టు కుదుళ్లను పునరుజ్జీవింప చేస్తుంది మరియు తేనె యొక్క యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మీ జుట్టును శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. తలకు తేమను అందిస్తుంది మీరు నూనెకు బదులుగా నెయ్యిని ఉపయోగించవచ్చు. నూనెకు బదులుగా, రెండు-మూడు చెంచాల వెచ్చని నెయ్యిని వాడండి మరియు మీ తలకు నెయ్యితో మసాజ్ చేయండి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మీ చర్మం బాగా పోషించబడిందని కూడా నిర్ధారిస్తుంది. ఎలా ఉపయోగించాలి దేశీ నెయ్యిలో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉన్నాయి, ఇది మీ జుట్టు ఆరోగ్యానికి మంచిది మరియు చెడు. జుట్టు రాలడం మరియు విచ్ఛిన్నం కాకుండా ఉండటానికి నెయ్యిని రాత్రిపూట చికిత్సగా ఉపయోగించండి. ఇది మీ జుట్టుకు లోతైన కండీషనర్‌గా పనిచేస్తుంది. పగిలిన పెదవుల కోసం కఠినమైన మరియు నిర్జలీకరణ పెదవి సమస్యలతో చాలా మంది





కష్టపడుతున్నారు. ఇది నీరు లేకపోవడం మరియు వాతావరణ పరిస్థితుల వల్ల కావచ్చు. మరియు మీ పెదాలను తేమగా చేసుకోవడానికి దేశీ నెయ్యిని ఉపయోగించడం ఆయుర్వేదం నుండి అరువు తెచ్చుకున్న పాత పద్ధతి. ఎలా ఉపయోగించాలి: మీ వేలి చిట్కాలలో కొంచెం నెయ్యి తీసుకొని మీ పెదవులపై మెత్తగా పూయండి మరియు రాత్రంతా అలాగే ఉంచండి. మరుసటి రోజు ఉదయం మీరు బేబీ మృదువైన పెదవులతో మేల్కొంటారు. చీకటి వలయాల కోసం దేశీ నెయ్యిలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇది ముడతలు మరియు చక్కటి గీతలు వంటి వృద్ధాప్యం యొక్క ప్రారంభ సంకేతాలతో పోరాడటానికి సహాయపడుతుంది. అలాగే, నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు మరియు విటమిన్లు యాంటీఆక్సిడెంట్ల మంచితనంతో కలిపి చీకటి వలయాలను నివారించడానికి మరియు తగ్గించడానికి మరియు కంటి సంచుల క్రింద సహాయపడతాయి. ఎలా ఉపయోగించాలి: మీ చేతివేళ్లపై కొంచెం నెయ్యి తీసుకొని మీ కళ్ళ క్రింద నెమ్మదిగా తేలికపాటి చేతితో మసాజ్ చేయండి. మీ కంటి కండరాలను సడలించడానికి వృత్తాకార కదలికలను ఉపయోగించండి, ఆపై రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయం చల్లటి నీటితో కడగాలి. కనిపించే ఫలితాన్ని చూడటానికి కనీసం ఒక వారం పాటు దీన్ని పునరావృతం చేయండి. నిర్జలీకరణ చర్మం కోసం దేశి నెయ్యి తేమతో నిండి ఉంది. ఇది వివిధ చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడే మాయా లక్షణాలను కలిగి ఉంది. నెయ్యి చర్మంపై తొక్క, నీరసమైన మరియు నిర్జలీకరణ చర్మ సమస్యలకు చికిత్స చేస్తుంది. ఇది యవ్వన ప్రకాశాన్ని అందించడమే కాక, యాంటీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. నెయ్యిలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి ముఖం మీద అవాంఛిత మొటిమలను నివారించడంలో సహాయపడతాయి. ఎలా ఉపయోగించాలి: సహజమైన నెయ్యి తీసుకొని మీ ముఖం అంతా నైట్ క్రీమ్‌గా రాయండి. తేలికపాటి చేతితో మసాజ్ చేసి, రాత్రంతా అలాగే ఉంచండి. మీరు ఉదయాన్నే మెరుస్తున్న చర్మంతో మేల్కొంటారు. అలాగే, పేస్ట్ తయారు చేయడానికి గంధపు పొడి మరియు పసుపుతో నెయ్యి కలపండి, మీరు అదనపు ప్రయోజనాల కోసం పాలను కూడా కలుపుతారు. దీన్ని 20 నిమిషాలు ఉంచి గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ సులభమైన ఫేస్ ప్యాక్ కరుకుదనం మరియు నీరసంతో పోరాడటానికి సహాయపడుతుంది.












# ఏఐతో భయపడొద్దు.. భారత్‌కు లాభాలే ఎక్కువ: ప్రపంచ బ్యాంకు



కృత్రిమ మేధ (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనల మధ్య ప్రపంచ బ్యాంకు ఆసక్తికర నివేదిక విడుదల చేసింది. భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏఐ ఉద్యోగాలను భర్తీ చేయడం కంటే, ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని వెల్లడించింది. సరైన చర్యలు తీసుకుంటే శతాబ్దం పట్టే అభివృద్ధిని పదేళ్లలోనే సాధించే అవకాశం ఉందని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం.. అధిక ఆదాయ దేశాల్లో ప్రస్తుతం ఉన్న ఉద్యోగాల్లో 14.2 శాతం ఏఐ ఆటోమేషన్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో మాత్రం ఈ ముప్పు 4.5 శాతమే. అదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 16.2 శాతం ఉద్యోగాల్లో ఏఐ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సంఖ్య 18.7 శాతంగా ఉంది. భారీ ఏఐ మోడళ్లు, ఖరీదైన డేటా సెంటర్ల నిర్మాణం కంటే స్థానిక అవసరాలకు అనుగుణంగా తక్కువ ఖర్చుతో పనిచేసే ఏఐ వ్యవస్థలను వినియోగిస్తే భారత్‌కు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ప్రపంచ బ్యాంకు సూచించింది. విద్య, వైద్యం, వ్యవసాయం, న్యాయ సేవలు, ప్రభుత్వ సేవల్లో ఏఐ కీలక మార్పులు తీసుకురాగలదని అభిప్రాయ పడింది. ఇప్పటికే భారత్‌తో పాటు కెన్యా, మెక్సికో, నైజీరియా, థాయ్‌లాండ్‌లో ఐదుగురికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐదింటిలో ఒకటి ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. అయితే విద్యుత్, ఇంటర్నెట్, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, నాణ్యమైన డేటా, బలమైన వ్యవస్థలు లేకపోతే ఏఐ ప్రయోజనాలు పూర్తిగా అందవని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. దశలవారీగా ఏఐను అమలు చేయాలని, గోప్యతకు రక్షణ కల్పిస్తూ బాధ్యతాయుత వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించింది.

# విశాఖలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీకి శ్రీకారం

**విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్...**

**భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**

**కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాశాఖ మంత్రి, టీడీపీ నేతలు**



విశాఖపట్నం, సింధూరదర్శిని:సాగర నగరం విశాఖపట్నం క్రీడా రంగంలో మరో కీలక ముందడుగు పడింది. భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఏర్పాటు చేస్తున్న 'సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అరిలోవ సమీపంలోని తోటగరువు లో ఈ అకాడమీని నిర్మించను న్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి లోకేశ్‌కు పీవీ సింధు, ఆమె కుటుంబ సభ్యులు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం, పీవీ సింధు, క్రీడాశాఖ మంత్రితో కలిసి లోకేశ్ శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం అకాడమీ భవన నమూనాను, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకు రానున్న అత్యాధునిక సౌకర్యాలను మంత్రి లోకేశ్ ఆసక్తిగా పరిశీలించారు. అకాడమీ లక్ష్యాలు, వసతుల గురించి సింధును అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టుపై రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ) ప్రజెంటేషన్‌ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండీ భరణి, గ్రీన్ కో ఎనర్జీడైరెక్టర్ చలమలశెట్టి స్వాతి పాల్గొన్నారు.


# సినిమా న్యూస్



దుబాయ్‌లో జరిగిన సైమా అవార్డ్స్ 2025లో మీనాక్షి చౌదరి మెరిసింది ఇటీవల, దుబాయ్‌లో జరిగిన సైమా అవార్డ్స్ కార్యక్రమంలో మీనాక్షి కనిపించింది. ఆమె ప్రత్యేకంగా రూపొందించిన గ్లామరస్ దుస్తులలో రెడ్ కార్పెట్‌పై నడిచి చాలా అద్భుతంగా కనిపించింది.

## కనకరాజు జాతకం ముందే తేలిపోతుంది

సమ్మర్ సీజన్ స్లంప్ తర్వాత గత రెండు నెలల నుంచి టాలీవుడ్ బాక్సాఫీస్‌లో మంచి ఊపు కనిపిస్తోంది. 'పెద్ది'తో మొదలైన మంచి శకునం ఇంకా కొనసాగుతోంది. అన్ని సినిమాలూ ఆడేస్తున్నాయని కాదు కానీ.. ప్రతి వీకెండ్లోనూ థియేటర్లు కళకళలాడుతున్నాయన్నది మాత్రం వాస్తవం. కొన్ని సినిమాలు రెండు మూడు వారాల పాటు బాగా ఆడి ఇండస్ట్రీలో ఒక పాజిటివ్ సైన్ తీసుకొచ్చాయి. రెండు వారాల ముందు వచ్చిన చెన్నై లవ్ స్టోరీ' సెకండ్ వీకెండ్లో కూడా మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు టాలీవుడ్ ఫోకస్ మెగా కుర్రాడు వరుణ్ తేజ్ సినిమా 'కొరియన్ కనకరాజు' మీదికి మళ్లుతోంది. ఈ వారం కేజీక్యూ, డీసీ చిత్రాలు కూడా రిలీజవుతున్నప్పటికీ.. ప్రధానంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది వరుణ్ మూవీనే. ఈ చిత్రానికి బాక్సాఫీస్ దగ్గర పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ఈ సినిమాపై చాలా ధీమాగా ఉన్న టీం ముందు రోజు పెయిడ్ ప్రిమియర్స్ కూడా ప్లాన్ చేసింది. నిన్నటి ప్రి రిలీజ్ ఈవెంట్లో స్వయంగా వరుణ్ తేజే ముందు రోజు రాత్రి పెయిడ్ ప్రిమియర్స్ వేస్తున్న సంగతి ధృవీకరించాడు. ఐతే ఈ ప్రిమియర్స్ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ'కి, అంతకుముందు రామ్ చరణ్ సినిమా 'పెద్ది'కి కూడా ముందు రోజు పెయిడ్ ప్రిమియర్స్ వేశారు. కానీ ఆ షోల నుంచి పాజిటివ్ టాక్ రాలేదు. డివైడ్ టాక్ ఆయా చిత్ర బృందాలను, ఇండస్ట్రీని అయోమయానికి గురి చేసింది. కానీ ఆశ్చర్యకరంగా డివైడ్ టాక్‌ను తట్టుకుని ఆ సినిమాలు నిలబడ్డాయి. దీంతో పెయిడ్ ప్రిమియర్స్ వేయడం ప్లస్సా, మైనస్సా అర్థం కాని పరిస్థితి తలెత్తింది. ఐతే పెయిడ్ ప్రిమియర్స్ వేస్తున్నారు అంటే సినిమా మీద టీం చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది అనే అభిప్రాయం ప్రేక్షకుల్లో కలిగి బుకింగ్స్, ఓపెనింగ్స్‌కు కలిసొస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లున్నారు. మరి పెద్ది, చెన్నై లవ్ స్టోరీల్లా 'కొరియన్ కనకరాజు' డివైడ్ టాక్ తెచ్చుకుంటుందా.. పాజిటివ్ టాక్ సంపాదిస్తుందా.. టాక్ ఎలా ఉన్నా కూడా మంచి ఫలితాన్నందుకుంటుందా.. ఏం జరుగుతుందో చూడాలి.



## 'కరికాల'గా సందీప్ కిషన్..



యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లో ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఆయన కథానాయకుడిగా 'కరికాల' అనే టైటిల్‌తో ఓ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం తెరకెక్కుతోంది. బుధవారం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ రాజసం ఉట్టిపడే అవతారంలో కనిపించారు. ఓ అడవిలో గుర్రంపై కూర్చుని, చేతిలో పదునైన కత్తి పట్టుకుని శక్తివంతమైన యోధుడిగా దర్శనమిచ్చారు. పక్కనే సింహంతో అతడి గంభీరమైన లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇది ఒక ఫాంటసీ చిత్రమని, భారీ విజువల్ ఎఫెక్ట్స్, విస్తృతమైన వరల్డ్ బిల్డింగ్‌తో దీన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'కరికాల' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు. చాప్టర్-1ను 2027 జూలై 2న, చాప్టర్-2ను అదే ఏడాది అక్టోబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. తారాగణం, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్మాతలు తెలిపారు.

ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం 'సిగ్మా' అనే మరో చిత్రం విడుదల కోసం ఎదురుచూస్తున్నారు. తమిళ స్టార్ హీరో విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూలై 31న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు 'కరికాల' ప్రకటనతో సందీప్ తన కెరీర్‌లోనే ఓ భారీ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.

## 'అబ్జెక్షన్ మై లార్డ్' సిరీస్ రివ్యూ!

శ్రీకాంత్ - ముఖేశ్ రిషి ప్రధానమైన పాత్రలను పోషించిన వెబ్ సిరీస్ 'అబ్జెక్షన్ మై లార్డ్'. సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్, జులై 31వ తేదీ నుంచి 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది.కోర్టు రూమ్ నేపథ్యంలో నడిచే ఈ కథను 7 ఎపిసోడ్స్ గా అందించారు. గతంలో 'జీ 5' లోనే స్ట్రీమింగ్ జరుపుకున్న తమిళ సిరీస్ 'సట్టముమ్ నీతియుమ్'కి ఇది తెలుగు రీమేక్. తమిళ మూలం మెప్పించిందా? తెలుగు రీమేక్ ఆకట్టుకుందా? అనేది ఇప్పుడు చూద్దాం.

పరశురామ్ (శ్రీకాంత్) ఓ లాయర్. కొన్ని కారణాల వలన నల్లకోటు పక్కన పెట్టేసి, కోర్టు ఆవరణలో నోటరీలు రాసుకుంటూ ఉంటాడు. ఆయనలోని నిజాయితీ పరుడిని చాలామంది గౌరవిస్తుంటారు. ఆ నిజాయితీని అర్థం చేసుకోలేనివాళ్లు, సంపాదించుకోవడం చేతకాని అసమర్థుడనే అనుకుంటారు. పరశురామ్ భార్య 'ఇందు'కి ఆయన ఏంటన్నది తెలుసు. అలాగే కూతురు 'కీర్తి' కూడా తండ్రి పరిస్థితిని అర్థం చేసుకుంటుంది. కొడుకు మాత్రం తండ్రి ధోరణి పట్ల అసహనంగా ఉంటాడు. తన కాలేజ్ ఫీజ్ కట్టడానికి కూడా ఇబ్బంది పడుతున్న తండ్రి పట్ల ఒక రకమైన కోపం అది.

ఆ కోర్టు ఆవరణలో 'నారాయణ' అనే వ్యక్తి తనని తాను తగలబెట్టుకుని ఆత్మహత్య చేసుకుంటాడు. ఆ సమయంలోనే 'వేద' (అనన్య శర్మ) ఆ కోర్టు ప్రాంగణంలో అడుగుపెడుతుంది. కేసులు వాదించ కూడదని నిర్ణయించుకున్న పరశురామ్ ఆలోచనలో మార్పు తీసుకొస్తుంది. అదే కేసుతో పరశురామ్ దగ్గర జూనియర్ గా చేరుతుంది. చాలా కాలం తరువాత అతను నల్లకోటు వేసుకోవడంతో, అతని సహచరులతో పాటు అందరూ ఆశ్చర్యపోతారు. ముఖ్యంగా సీనియర్ లాయర్ విశ్వనాథ్ (ముఖేశ్ రిషి )కి మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పరశురామ్ కి వ్యతిరేకంగా వాదించడానికి రంగంలోకి దిగింది అతనే. ఈ కేసు వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయనేది పరశురామ్ కి అర్థమైంది కూడా అప్పుడే.

నారాయణ తన కూతురు 'సమీరా' (స్నేహాల్) కిడ్నాప్ కి గురైందనీ, ఆ కేసు తీసుకోమని లాయర్లను బ్రతిమాలుకోవడం పరశురామ్ కి తెలుసు. ఒక శ్రీమంతుడి కొడుకు స్నేహితులతో కలిసి తన కూతురును ఎత్తుకెళ్లాడనీ, ఆ కారు నెంబర్ లో ఓ నాలుగు అంకెలు తనకి గుర్తున్నాయని చెప్పడం పరశురామ్ విని ఉన్నాడు. నారాయణకు ఆత్మశాంతి కలగాలంటే, అతని కూతురు సమీరా ఆచూకీ తెలుసుకోవాలనే పట్టుదలతో పరశు రామ్ ఉంటాడు. ఎలాంటి పరిస్థితులలోను సమీరా వాళ్లకి దొరకక్కూడదని విశ్వనాథ్ భావిస్తాడు. పరశురామ్ చాలాకాలంగా నల్లకోటు పక్కన పెట్టడానికి గల కారణం ఏమిటి? సమీరా ఆచూకీ తెలుసుకునే విషయంలో ఆయన ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటాడు? సమీరాను కిడ్నాప్ చేసింది ఎవరు? వాళ్లను కాపాడటం కోసం విశ్వనాథ్ చేసే ప్రయత్నం ఫలిస్తుందా? అనేది మిగతా కథ.

ఈ కథ అంతా కూడా సమీరా అనే ఒక యువతి చుట్టూ తిరుగుతుంది. కిడ్నాప్ చేయబడిన తన కూతురు సమీరా ఆచూకీ తెలుసుకుని, తనకి న్యాయం చేయమని అభ్యర్థించే ఒక పేద తండ్రి ఆవేదనతో ఈ కథ మొదలవుతుంది. అతని ఆత్మహత్యతో ఈ కథ బలపడుతుంది. తన తెలివి తేటలు .. అనుభవం .. నిజాయితీ, ఒక పేద తండ్రి మరణానికి అర్థం ఉండేలా చేస్తే చాలని భావించి పరశురామ్ రంగంలోకి దిగడంతో కథ పుంజుకుంటుంది.

ఇక ఇక్కడి నుంచి పరశురామ్ ఆలోచనలు .. జూనియర్ సంపాదించే ఆధారాలు .. కోర్టులో నడిచే వాదోపవాదాలు .. అజ్ఞాత శత్రువులు పన్నే వ్యూహాలతో ఈ కథ మలుపులు తీసుకుంటూ వెళ్లాలి. మలుపులైతే ఉన్నాయి .. కానీ అవి ఆసక్తికరంగా ఆవిష్కృతం కాకపోవడమే అసంతృప్తిని కలిగిస్తుంది. ఆధారాల కోసం ఒకరు .. అవి దొరక్కుండా చేస్తూ ఒకరు నువ్వా నేనా అన్నట్టుగా పరశురామ్ - విశ్వనాథ్ మధ్య వాదోపవాదాల వార్ నడవాలి .. కానీ అది అంత ఇంట్రెస్టింగ్ గా అనిపించదు.

నేను నల్లకోటు వేసుకోను .. కోర్టు మెట్లు ఎక్కనని పరశు రామ్ కొన్నేళ్లుగా భీష్మించుకుంటాడు. అందుకు బలమైన కారణమేదో ఉంటుందని భావించిన ఆడియన్స్ కి నిరాశే ఎదురవుతుంది. అలాగే సమీరా మిస్సింగ్ వెనుక ఏదో బలమైన కారణం ఉంటుందని భావించినవారికి కూడా అసంతృప్తియే మిగులుతుంది. ఈ కథలో విలన్ లేడా అంటే .. ఉన్నాడు. కానీ అంతా ముఖేశ్ రిషికి అప్పగించి స్లీపింగ్ పార్ట్నర్ గా కనిపిస్తాడు.

సాధారణంగా కోర్టు రూమ్ డ్రామాలలో ఆడియన్స్ ను కదలకుండా చేసే అంశాలు రెండే రెండు. కోర్టు రూమ్ లో ఆసక్తికరంగా నడిచే వాదోపవాదాలు. కోర్టు బయట ఆధారాలు సేకరించే విషయంలో పోటీపడటం. ఈ రెండు విషయాలలోను ఈ సిరీస్ తన జోరు చూపించలేదేమో అనిపిస్తుంది. కథ ముందుకు వెళుతున్నా కొద్దీ బలపడవలసిందిపోయి, తేలిపోతుంటుంది.



తమిళంలో రూపొందిన 'సట్టముమ్ నీతియుమ్' సిరీస్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ సిరీస్ కి ఇది రీమేక్ అయినప్పటికీ, అందులోని ఆత్మ ఇందులో కనిపించదు. అక్కడ కూడా కథాకథనాలు .. కోర్టులో వాదోపవాదాలు నిదానంగానే నడుస్తాయి. అయితే ఆ సిరీస్ లోని సహజత్వం .. ఎమోషన్స్ ను ఆవిష్కరించిన విధానం ఇక్కడ కనిపించదు. అక్కడ సంభాషణలు తక్కువగా ఉన్నప్పటికీ, సన్నివేశాలు బలంగా అనిపిస్తాయి. ఇక్కడ అది లోపించింది.

నటన పరంగా శ్రీకాంత్ కీ .. ముఖేశ్ రిషికి వంకబెట్టవలసిన పనిలేదు. అనన్య ..స్నేహాల్ తో పాటు మిగతా వాళ్లంతా బాగానే చేశారు. సూర్య ఫొటోగ్రఫీ .. అరుణ్ చిలువేరు నేపథ్య సంగీతం .. సాయి కిశోర్ ఎడిటింగ్ ఫరవాలేదు. తమిళ మూలంతో పోల్చుకుంటే, 'అబ్జెక్షన్ మై లార్డ్' ఓ మాదిరిగా అనిపిస్తుందంతే.

సినిమా వివరాలు

సినిమా పేరు: అబ్జెక్షన్ మై లార్డ్

విడుదల తేదీ: 2026-07-31

నటీనటులు: శ్రీకాంత్, ముఖేష్ రుషి, అనన్య శర్మ, స్నేహల్ కామత్, సమీర్

దర్శకుడు: సంతోష్ అయ్యప్పన్

సంగీతం: అరుణ్ చిలువేరు

బ్యానర్: డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్

సమీక్ష: పెద్దింటి

'అబ్జెక్షన్ మై లార్డ్' రేటింగ్: 5కి 2.00

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662